Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com ఆదివారం 27 ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 213 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## కాళేశ్వరం ముమ్మాటికీ

# ఎనిమిదో వింతే ?

**మూడేళ్లలోనే కట్టారు...మూడేళ్లలోనే కూలిపోయింది**


**కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి**

**హైదరాబాద్,ఏప్రిల్26తెలంగాణవీణ**

ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేననిమంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు.

మిగతా 2 లో





## భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా

# ఎదుర్కొంటాం

- పహల్గామ్ దాడిపై నిష్పక్షిక విచారణ జరగాలి
- తటస్థ విచారణకు తాము సహకరిస్తాం
- సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయం
- పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన

**ఇస్లామాబాద్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూదిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు.

02

# సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

## తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్ 26తెలంగాణవీణ**

సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు.



మిగతా 2 లో

## 16నెలల కాంగ్రెస్ పాలనలో

# రాచి రంపాన పెట్టారు

**దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం-ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్**

**హైదరాబాద్,ఏప్రిల్ 26(తెలంగాణవీణ):**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు.



మిగతా 2 లో

## కర్రెగుట్టలో భారీ ఎన్‌కౌంటర్..

# 28 మంది మావోయిస్టులు మృతి..!

**ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 26 :తెలంగాణవీణ**

తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది.

## నేడు వరంగల్‌లో

# బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక



02

- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్

- అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా

# పాలన

- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్ 26**

**తెలంగాణవీణ**

**సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు.**



మిగతా 2 లో







02

# బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

- తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య

**వరంగల్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు-పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు..

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## కెసిఆర్‌కు ఆత్మవిమర్శ చేసుకునే ధైర్యం ఉందా ?

రాజకీయాల్లో విమర్శలే కాదు..ఆత్మవిమర్శలూ అవసరం. ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు సాగితేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది. ఎంతసేపు ఎదుటి పార్టీని తిడుతూ రాజకీయ పబ్బం గడపుకోవడం ద్వారా లక్ష్యం నెనరవేరదు. ముఖ్యంగా ఆదివారం రజతోత్సవ సభ జరుపుకోబోతున్న టిఆర్ఎస్ ఉరఫ్ బిఆర్ఎస్ వరంగల్ వేదిక నుంచి విమర్శలను పక్కన పెట్టి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన పాపాలకు, వస్తున్న విమర్శలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటామని ప్రకటించాలి. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేకున్నా..బిఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల అధికారం మారింది. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేశామని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు ఈ డబ్బాకొట్టుకునే విధానాన్ని మానుకోవాలి. ప్రధానంగా కాళేశ్వరం వల్ల లక్షకోట్లు గంగపాలయ్యాయి. అందులో కెసిఆర్ కుటుంబానికి ఎంత ముట్టిందనేది వారికి తెలుసు. అలాగే ధరణితో రైతులను, ప్రజలను ఆగం చేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, సామాన్యుల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వేలాది ఎకరాలు అప్పనగా ఎందరికో కట్టబెట్టారు. ఎన్నో భూములను తెగనమ్మారు. మియాపూర్ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నయీం డైరీని మల్లన్నసాగర్‌లో కలిపేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో పేదల భూములను, ఇళ్లను గుంజుకుని వారిని రోడ్డున పడేసి, కుక్కకు బొక్కేసినట్లు కొంత పడేశారు. వారు గౌరవంగా బతికేలా చేయలేదు. వారి ఉసురు తీసుకున్న తీరు ప్రజలందరికీ తెలుసు. లిక్కర్ బిజినెస్‌లో కవిత తలదూర్చి తెలంగాణ పరువు తీసారు. ఎదుటి పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా తమ దొడ్లో కలుపుకున్నారు. ఇకపోతే తాహతుకు మించి అప్పులు చేసి, అభివృద్ధి చేశాని నమ్మించి, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణను చేశారు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్న పచ్చి నిజాలు. వీటికి సాక్ష్యాలు అక్కర్లేదు. ఫోన్ ట్యాపింగ్ లాంటి దగుల్బాజీ పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, మనుగడ సమీక్షించుకుని ముందుకు సాగాలి. ప్రజలు ఇచ్చిన అధికారన్ని ఎలా దుర్వినియోగం చేసారో గుర్తించాలి. ఇక అసెంబ్లీకి సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే పరిమితం కావడం వెనకాల ఉన్న మతలబు ఏమిటో కూడా చెప్పాలి. అన్నింటి కంటే ముఖ్యంగా తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఎట్లా అప్పుల పాలైందో కూడా తెలియజేయాలి. కనీసం ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలోకి ఎట్లా తన నాయకత్వంలో తీసుకెళ్లారో వివరించాలి. అంతేకాదు తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలిదానమిచ్చిన 1300 మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలోని ముఖ్యమైన లక్ష్యాల్లో ఒకటి ఉద్యోగాల భర్తీ. యూనివర్సిటీల్లో కనీసం ఒక్క కొలువునైనా ఎందుకు భర్తీ చేయలేకపోయారో చెప్పాలి. తమ జేబులు నింపడానికి, తమ కుటుంబ నేతల కడుపు నింపడానికి జరిగిన ప్రాజెక్టుల అవినీతి మీద వివరణ ఇవ్వాలి. బిఆర్ఎస్ ఉత్థాన పతనాలు గుణపాఠ్ కావాలి. ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీగా ప్రజల ఆదరణ పొందిన బిఆర్ఎస్ తన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. అనేక చీకటి కోణాలు. కుంభకోణాలకు కారణభూత మయ్యింది. నేలవిడిచి సాము చేసిందన్న చందంగా అసలు పాలన గాలికి వదిలి స్వార్థ రాజకీయాల కోసం చేయని తప్పు లేదు. ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యావంతులు అంతా కలసి నడిపిస్తేనే టిఆర్ఎస్ నడిచింది. కానీ ఇదంతా తన ఒంటిచేతి చలవని, తానే అసలుసిసలు పోరాటాన్ని చేసానని కెసిఆర్ చెప్పడం మానుకోవాలి. తెలంగాణ యావత్తూ వెంటన నడిస్తేనే కెసిఆర్ పని సులభం అయ్యింది. మలిదశ ఉద్యమానికి అనేకమంది పునాదులు వేశారు. తెలంగాణ జనసభ వంటి సంఘాలు, మారోజు వీరన్న, గాదె ఇన్నయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావు జాదవ్, పాశం యాదగిరి, కొల్లూరి చిరంజీవి, ప్రొ. జయశంకర్, ప్రొ. బియ్యాల జనార్ధన్, బెల్లి లలిత వంటి వ్యక్తులు తెలంగాణ ఆకాంక్షను కాపాడడానికి శక్తిమేరకు కృషి చేశారు. ఉద్యమానికి రాజకీయ ప్రతిపత్తి లభించడం అనేది రెండవసారి కేసీఆర్ రూపంలోనే లభించినా.... ప్రజల్లో రగులుకుంటున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష అన్న ఉద్యమ వేడిని కేసీఆర్ ఉపయోగించుకున్నారు. ఇవన్నీ కూడా కాదనలేని సత్యాలు. ఇవన్నీ విస్మరించి గత పదేళ్ల అధికారంలో ఉన్న కాలంలో కెసిఆర్, ఆయన చంచాలు వీరందరినీ విస్మరించి తామే వీరులం, శూరులం అని ఉద్యమకారులను చులకన చేశారు. 2001లో జలవిహార్ వేదికగా రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశాక అది ముందుకు నడిచిందంటే...ప్రజల అందదదండలతోనే అన్నది విస్మరించరాదు. కెసిఆర్ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణను వాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జయశంకర్ సార్ లాంటి వారు కెసిఆర్‌ను నమ్మి నడిపించారు. మలిదశ ఉద్యమం ఊరూరికి విస్తరించి తెలంగాణ ఆకాంక్ష మరింత పదునెక్కగలిగిందంటే అందుకు..ప్రజల్లో ఉన్న ప్రత్యేక ఆకాంక్ష మాత్రమే. ఆ సమయంలో కెసిఆర్ ఉన్నా మరొకరు ఉన్నా తెలంగాణ ఉద్యమం ముందుకు సాగేది. అయితే ఉద్యమ గమ్యాన్ని ముద్దాడేలా చేసిన ప్రజలను విస్మరించి, స్వార్థచింతనతో పాలన సాగించడం వల్లనే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. దీనిపై కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం గులాబీ జెండాను ప్రజలే నిలబెట్టారన్న విషయాన్ని విస్మరించి నేలవిడిచి సాము చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతాయని సబ్బండవర్గాలు ఆశించి భంగపడ్డాయి. ప్రజలంతా ఇంతటి అంకితభావంతో అండగా నిలిస్తే... కేసీఆర్ మాత్రం పక్కా రాజకీయ నేతగా ఆలోచించారు. తను, తన కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణకు ఒక స్వీయ రాజకీయ శక్తి అవసరం అన్న ఆలోచన నుండి కేసీఆర్ యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాకముందే మొదలైంది. దళితుణ్ణే ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పాడు. మాట తప్పడం అనేది అధికారంలోకి వచ్చాక నిత్యకృత్యంగా మారింది. తెలంగాణ పేగుబందాన్ని తెంపుకుని అధికారం కోసం జాతీయ రాజకీయాలంటూ కొత్త పోకడలకు పోయారు. ఉట్టికి ఎగలేనమ్మ..ఆకాశానికి ఎగిరిందన్న సామెత ను రుజువు చేశారు. తెలంగాణ అంతా బంగారం అయ్యిందన్న ప్రచారం మొదలు పెట్టారు. ధనిక రాష్టరం అన్నారు. రియల్ రంగంలో అడుగులు వేశారు. పార్టీ పేరును 'భారత రాష్ట్ర సమితి'గా మార్చుకొని దేశ రాజకీయాలవైపు అర్రులు చాచి, దారుణంగా విఫలమయ్యారు. ఇంత రాజకీయ దురాశ ఉంటే ప్రజలు మాత్రం వేరుగా ఎందుకు ఆలోచిస్తారు. అందుకే కర్రుకాల్చి వాతపెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కకుండా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింతగా వాతలు పెట్టారు. ఇవన్నీ ఆలోచన చేసుకుని ఇప్పుడు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏడాదిన్నర కాకుండానే కాంగ్రెస్ మీద అగ్గిమీద గుగ్గిలంలా లేస్తే..ప్రజలు గతాన్ని మరచి పోరు. తప్పిదానలు నెమరు వేసుకునే సమయమిది. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ రాచరికపు పోకడలకు బీజం వేశారు. తనను కలవడమంటేనే...రాజును కలిసేంత అన్న తీరుతో వ్యవహరించారు.

# అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,ఏప్రిల్ 26తెలంగాణవీణ

సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిద్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

## కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్గ÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇం-టె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం

ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు- భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే భారత పాలకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు.

మొదటి పేజీ తరువాయి

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్డీఎస్ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్డీఎస్ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## కర్రెగుట్టలో భారీ ఎన్‌కౌంటర్.. 28 మంది మావోయిస్టులు మృతి..!

ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 26 :తెలంగాణవీణ

తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది.

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని సమాచారం. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు.

## నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

హైదరాబాద్,ఏప్రిల్26తెలంగాణవీణ

వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి..

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# టీయూడబ్ల్యూజే తోనే జర్నలిస్టులకు మేలు

## - యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

**తెలంగాణవీణ, నేరేడ్మెట్**



జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి, వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు.శనివారం మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్ హాలులో, టీయూడబ్ల్యూజే-ఐజేయు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, కోశాధికారి కోశాధికారి బి.భిక్షపతి, సహాయ కార్యదర్శి వెంకటేష్, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రాజు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, చావ శంకర్, రాజేశ్వర్ రెడ్డి, తేజ, రమణారెడ్డి, జానకి రామ్, పవన్, హరిక్రిష్ణ, మహేష్, సుబ్బారావు, రాజేష్, కుమ్మరి రాజు, మనోహర్, కృష్ణ మూర్తి, నాగరాజు, ప్రభాకర్, ఉదయశ్రీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

### టీయూడబ్ల్యూజేలో చేరికలు...

టీయూడబ్ల్యూజే-ఐజేయు సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులైన మల్కాజిగిరికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు శనివారం 143 సంఘానికి రాజీనామా చేసి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సమక్షంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూలో చేరారు. 143 సంఘం జిల్లా నాయకులు సునీల్ రెడ్డి, లవ కుమార్, విశాల్ యాదవ్, శివ కుమార్, మండే సురేష్, సంగమేశ్వర్, రెహ్మాన్, శ్రీకాంత్ లతో పాటు పలువురు జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వం తీసుకున్నారు.

# ప్రభుత్వ యూనివర్సిటీల్లోని 3వేల ప్రొపెసర్ పోస్టులను భర్తీ చేయాలి..

- అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వాలి
- తెలంగాణ నిరుద్యోగులకే ఉద్యోగాలు
- ప్రభుత్వ సలహాదారు కె.కేశవ రావు, ఎమ్మెల్సీ కోదండరామ్ లకు టీజీడీఏ వినతి పత్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 26: తెలంగాణవీణ**

రాష్టంలోని అన్ని విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3000 ప్రొఫెసర్ పోస్టులను ఒకేసారి భర్తీ చేయాలని తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ (టీజీడీఏ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 13 ఏళ్లు గా యూనివర్సిటీ లో ప్రొఫెసర్స్ రిక్రూట్మెంట్ జరిగక పోవడం తో డిపార్ట్మెంట్స్ మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ కి వచ్చిన ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఎమ్మెల్సీ కోదండరామ్ లకు టీజీడీఏ ప్రతినిధుల టీమ్ వినతి పత్రం సమర్పించింది. టీజీడీఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ పొల్లడి రమణ రావు, అధ్యక్షులు డాక్టర్ పెద్దిరెడ్డి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ బొల్లం తిరుపతి, ప్రతినిధులు ధాత్రిక స్వప్న, వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్, మహేందర్, సుధాకర్, ప్రభాకర్, ఆంజనేయులు, నగేష్ తదితరులు కేశవరావు, కోదండరాలకు పలు విషయాలను వివరించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలో 3వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం వెయ్యి పోస్టుల భర్తీకి జీవో నెంబర్ 21ని జారీ చేయడం అన్యాయమని టీజీడీఏ సభ్యులు వాపోయారు. ఇది అన్యాయం అన్న సభ్యులు.. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 3000 పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని సూచించారు. యూనివర్సిటీల్లో వెయ్యి పోస్టులనే భర్తీ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని చెప్పారు. ఒక్కో యూనివర్సిటీకి వంద పోస్టులు కూడా రావని అన్నారు. అటు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 21ని సవరించాలని కోరారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 21 యూజీసీ నిబంధనలను ఉల్లంఘిస్తోందన్నారు. భర్తీకి డెమో, ఇంటర్వ్యూలకు అధికంగా 30 మార్కులు కేటాయించడం నియామక అధికారుల వ్యక్తిగత విచక్షణకు ఎక్కువ అవకాశం ఇస్తుందన్న విమర్శలున్నాయన్నారు. డాక్టరేట్ వంటి ఉన్నత విద్యార్హతకు తక్కువగా 10 మార్కులే కేటాయించడం పరిశోధన ప్రాధాన్యతను తగ్గిస్తుందన్నారు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ (జెఆర్ఎఫ్)తో పిహెచ్డిని



సమానంగా పరిగణించడం సరికాదన్నారు. పీహెచ్డీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి 30మార్కులు ఇవ్వాలని, ఇంటర్వ్యూలో ప్రతి పోస్ట్ కు 30 మంది అభ్యర్థులను పిలువలని డిమాండ్ చేశారు. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) లేదా పీహెచ్డీ వంటి కనీస అర్హతలను తప్పనిసరి చేయకపోవడం యూజీసీ నిబంధనలకు విరుద్ధమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూజీసీ రూల్స్ 2018 ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టాలని కోరారు. యూజీసీ నిబంధనలను విస్మరిస్తే అర్హులైన అభ్యర్థులు ఎంపిక కాకపోవచ్చుని, రాష్ట్రంలోని ఉన్నత విద్యా ప్రమాణాలు దిగజారే ప్రమాదం ఉందని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, యూజీసీ నిర్దేశించిన నిబంధనల ప్రకారమే ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టాలని తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది.

# ఉగ్రదాడికి నిరసనగా చిన్నక్రాంతి కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీ

## శ్రీ కృష్ణ కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అమరులకు నివాళులు

**తెలంగాణ వీణ/నాచారం:**

జమ్ము కాశ్మీర్ పహాల్గాం దాడి లో మృతి చెందిన పర్యాటకులకు చిన్నక్రాంతి కాలనీ శ్రీ కృష్ణ కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అదేవిధంగా శ్రీకృష్ణ మార్గ్ పార్క్ సర్కిల్ నుండి కాలనీ వాసులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అమాయకులైన పర్యాటకులను చంపడం అమానుషమన్నారు.భారతీయులు అందరూ సోదర సోదరీమణులనీ ఇటువంటి అమానుష దాడులు సోదరభావాన్ని పోగొట్టజాలవని తెలిపారు.మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలియజేశారు.అభివృద్ధి పథంలో నడుస్తున్న భారత్ పై





ఉగ్రదాడి జరిగింది. పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా ఉగ్రవాదంపై పోరు జరపాలి. అందరం ఏకమై తీవ్రవాదాన్ని అంతం చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. ఉగ్రదాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర సుధాకర్ (శ్రీకృష్ణ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు) జనరల్ సెక్రటరీ ఇలేష్ యాదవ్ (శ్రీకృష్ణ కల్చరల్ అసోసియేషన్) చిన్న క్రాంతి కాలనీ సభ్యులు - శంకర్ గౌడ్, తిరుపతి రాజు, సంజీవ్, శ్రీకాంత్, స్వామి, ప్రకాష్, మహేందర్, అనిల్, రాకేష్, అంజయ్య, ప్రవీణ్,రాజిరెడ్డి శ్రీధర్,సోమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోకుల్ నగర్ లోని శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్లో గందరగోళ పరిస్థితులు...

- యాజమాన్య కుటుంబ కలహాలతో పాఠశాల సంక్షోభం....
- పాఠశాల వైఖరిని నిరసిస్తూ ఆందోళనకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు....
- ఆందోళనకు మద్దతు ప్రకటించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలపై చర్యలేవి ?

**తెలంగాణవీణ, మల్లాపూర్**

ఉప్పల్ నియోజకవర్గంలో అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. శనివారం కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ గోకుల్ నగర్ లోని శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు చేపట్టిన ఆందోళన కు ఎమ్మెల్యే మద్దతు తెలిపారు. యాజమన్య వైఖరి కారణంగా విద్యార్థుల చదువులకు అంతరాయం కలుగుతోందని, పాఠశాల నూతన యాజమాన్యం విద్యాశాఖ అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల నూతన యాజమాన్యం మాత్రం ప్రస్తుత వ్యవహారం కోర్టులో పరిధిలో ఉందన్నారు. పాఠశాల పాత యజమాన్యం అజిత్ రెడ్డి మాట్లాడుతూ తమకు ఇవ్వల్సిన డబ్బులు ఇవ్వకుండా బెదిరింపు చర్యలకు పాల్పడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. అనుమతులు లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్న యజమాన్యంపై విద్యాధికారులు తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. సరైన ఉపాధ్యాయులు లేకుండానే పాఠశాలను నడిపిస్తూ విద్యార్థుల జీవితాలను ఆడుకుంటున్నానీ, దీంతో తమ పిల్లలు చదువుల్లో పూర్తిగా వెనుకబడుతున్నారని పలు మార్లు పాఠశాల యజమన్యానికి మెరపెట్టుకున్నా పట్టించుకోవటం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యశాఖాధికారులు స్పందించి అనుమతులు లేని పాఠశాలలపై తగిన చర్యలు చేపట్టాలని, తమ పిల్లలకు తగిన న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు.





# గులాబీ రంగు కుర్తాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ...

**తెలంగాణవీణ, కాప్రా**

బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలలో భాగంగా కాప్రా సర్కిల్ హెచ్ బీ కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ వంజరి ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రంగు కుర్తాలను శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిల సమక్షంలో పంపిణీ చేశారు. హెచ్ బీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్లో వంద మంది పార్టీ కార్యకర్తలకు కుర్తాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ రంగు కుర్తాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన వంజరి ప్రవీణ్ ను ఎమ్మెల్యే అభినందించారు. చలో వరంగల్ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గంధం నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




# కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని కలిసిన బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంట్టి వీరన్న..

**తెలంగాణ వీణ/ఓయూ:**

బర్కత్పురా భారతీయ జనతా పార్టీ ఆఫీసులో మే 5వ తారీఖు ఆల్ ఇండియా రోడ్ల శాఖ మంత్రివర్యులు హైదరాబాద్ అంబర్ పేట ఫ్లైఓవర్ ఇనాగరేషన్ కు వస్తున్న సందర్భంగా ప్రిపరేషన్ మీటింగ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంత్రివర్యులు కిషన్ రెడ్డి జిల్లా ప్రెసిడెంట్ భరత్ గౌడ్ సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్ బిజెపి నాయకులు బిక్షపతి యాదవ్ శ్రీనివాసాచారి రామకృష్ణ తార్నాక నుండి పాల్గొన్నారు బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంట్టి వీరన్న పాల్గొన్నారు.



ఆదివారం 27 ఏప్రిల్ 2025

తెలంగాణ వీణ

నిజం నిర్భయం తెలుస్తాం..

హైదరాబాద్



## 2018 బ్యాచ్ పిహెచ్డీ విద్యార్థుల పరిశోధన గడువును సంవత్సరకాలం పొడగించాలి.

### పిహెచ్డీ పరిశోధక విద్యార్థులు

**తెలంగాణ వీణ/ఓయూ:**



2018 బ్యాచ్ పిహెచ్డీ పరిశోధక విద్యార్థుల పరిశోధన గడువును సంవత్సరకాలం పొడగించాలి అని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారుడు కె. కేశవరావు కు వినతి పత్రం అందజేసిన పీహెచ్డీ పరిశోధక విద్యార్థులు. ఈ సందర్భంగా డి.బి.ఎస్ ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ కరోనా కాలంలో రెండు సంవత్సరాల కాలం వృధా అయ్యింది.మరొకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫెలోషిప్స్ లేక యూనివర్సిటీలలో చదువుతున్న మొదటి తరం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున 2018 బ్యాచ్ పిహెచ్డీ విద్యార్థుల పరిశోధన గడువును సంవత్సరకాలం పొడిగించి విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు తోడ్పాటును అందించాలని పేర్కొన్నాడు.కార్యక్రమంలో డి.బి.ఎస్ ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్,పీహెచ్డీ పరిశోధక విద్యార్థులు నాగరాజు క్రాంతి,అరుణ్,వెంకన్న,మహేష్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చిర్యాల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణ వేడుకలు...

**తెలంగాణవీణ, కీసర :**

కీసర మండలంలోని చీర్యాలలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి తీరు కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రకృతి ఒడిలో కొలువై ఉన్న ఈ క్షేత్రంలో స్వామి వారి కళ్యాణోత్సవాన్ని వేలాది మంది భక్తులు కనులారా తిలకించారు.ఉదయం నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష్మీ నరసింహుల కళ్యాణాన్ని జరిపించారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల ఘోషతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కళ్యాణాన్ని తిలకించిన భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. స్వామి వారి కళ్యాణా మహోత్సవానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ ప్రిన్సిపాల్ కార్యదర్శి నవీన్ మిట్టల్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర జంగయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కేంద్ర మాజీ బీసీ కమిషనర్ సభ్యుడు ఆచార్య , నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డితో పాటుపలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





## హబ్సిగూడలో నిరసన ర్యాలీ

**తెలంగాణ వీణ/నాచారం:**

కాశ్మీర్ లోని పహల్ గాంలో పహల్గం హిందువులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగ స్ట్రీట్ నం8 స్వాతి టిఫిన్ సెంటర్ నుండి కెప్టెన్ వీరరెడ్డి విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రవీందర్ రెడ్డి



## తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి.

**న్యాయమైన పార్ట్ టైం అధ్యాపకుల డిమాండ్ అమలుకు తీన్మార్ మల్లన్నగా కృషి చేస్తా-ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న**

**తెలంగాణ వీణ/ఓయూ:**



తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల ఉద్యోగ భద్రత కల్పించాలి. జీవో నెంబర్ 21 లో పార్ట్ టైం అధ్యాపకులకు వెయిటేజ్ ఇవ్వాలి.యూనివర్సిటీ రిక్రూట్మెంట్లలో పార్ట్ టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యత నివ్వాలి. అనే ప్రధాన డిమాండ్లతో 5వ రోజు చేస్తున్నటువంటి నిరవధిక సమ్మెకు గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు హాజరై పార్ట్ టైం టీచర్లను ప్రభుత్వము మోసం చేస్తుందని వెంటనే పార్ట్ టైం టీచర్ల సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో పార్ట్ టైం టీచర్ల పక్షాన తను పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసినటువంటి సూదగాని హరి శంకర్ గౌడ్, వట్టి జానయ్య యాదవ్, సుదర్శన్ గౌడ్, తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్ట్ టైం అధ్యాపకులకు ఇచ్చినటువంటి ఉద్యోగ భద్రత హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైతుందని, ప్రభుత్వము వెంటనే పార్ట్ టైం అధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించి వాళ్ళ సమస్యలను పరిష్కరించకపోతే మేమందరము కూడా పార్ట్ టైం టీచర్ల పక్షాన ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్వీ రత్నం, ఉపాధ్యక్షులు డాక్టర్ యుగేందర్, డాక్టర్ సుందర్, డాక్టర్ వరలక్ష్మి ,డాక్టర్ కవిత కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ జూలు నాగేశ్వర్, డాక్టర్ భానోతు శంకర్, డాక్టర్ దుబ్బా రంజిత్, డాక్టర్ నల్లిగంటి శరత్, డాక్టర్ కర్ణాకర్ డాక్టర్ చీకట్ల శ్రీనివాస్ డాక్టర్ అశోక్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సాగరిక డాక్టర్ వనిత, డాక్టర్ దేవేంద్ర, డాక్టర్ జ్యోతి, డాక్టర్ నౌషిన్, డాక్టర్ పిరాసద్ ఉన్నిసా, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ తిరుపతమ్మ, డాక్టర్ ఎంఎన్ చారి, డాక్టర్ ప్రశాంత్ ,డాక్టర్ బోనాల మురళి, డాక్టర్ కట్టా శేఖర్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జన సమితి కార్యకర్త కళ్యాణ్ ను పరామర్శించిన, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్

**హైదరాబాద్, తెలంగాణ వీణ ....**



గత 4రోజుల క్రిందట మల్కాజ్గిరి మిర్జాల్ గూడ కమాన్ సమీపంలో బైక్ రాపిడో నడుపుతూ జీవనం సాగిస్తున్న (డిజేఎస్ )దళిత జన సమితి కార్యకర్త గంధం కళ్యాణ్ ను వెనుక నుండి వచ్చిన కారు ఢీకొట్టడంతో కాలుకు గాయం అయ్యింది...కళ్యాణ్ అక్కడికక్కడే కింద పడి అవస్థతో బాధపడుతున్న విషయం తెలుసుకొని దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ వెంటనే తనని మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధికి వెళ్లి అక్కడ ఎస్సైతో సమస్యను చర్చించి ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పందించారాని బొజ్జ రమేష్ పేర్కొన్నారు. మీర్జాల్ గుడ కమాన్ దగ్గర జరిగిన సంఘటన సిసి ఫుటేజ్ లో పరిశీలించి తక్షణమే వాహనం నెంబర్ ద్వారా అతనిని పట్టుకోవడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబమైన గంధం కళ్యాణ్ కు తగిన న్యాయం చేయాలని మల్కాజ్గిరి ఎస్సై కొండల్ ని కోరి తన కుటుంబానికి న్యాయం చేపించడం జరిగిందన్నారు. గాయానికి గురైన అతను దాదాపు 20 రోజులపాటు ఇంట్లో ఉండవలసి వచ్చింది. వాహనం ప్రమాదానికి కారణమైన వ్యక్తి ద్వారా వారితో ఆర్థిక సాయం కూడా ఇప్పించి న్యాయం చేయడం జరిగిందన్నారు. ఆదివారం తన నివాసానికి వెళ్లిన డి జె ఎస్ దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ ఆయనను పరామర్శించి యోగక్షేమలు తెలుసుకొని ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. డీజే ఎస్ తన కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు

### హత్య అని తాము నమ్ముతున్నాం

### రీపోస్ట్ మార్టమ్ కోసం పిల్ దాఖలు: హర్షకుమార్

**రాజమండ్రి,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ఇంకా అనుమానాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి.. అది రోడ్డు ప్రమాదంగా తేల్చిన పోలీసులు.. దానికి సంబంధించిన కొన్ని ఆధారాలను కూడా బయటపెట్టారు.. అయితే, పాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్య అనడానికి అనుమానాలు ఉన్నాయని అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు .. అసలు మృతదేహాన్ని ఘటనా స్థలం వద్దకు వెనుక నుంచి తీసుకువచ్చినట్లుగా నాకు అనుమానం ఉందన్నారు. రీపోస్ట్ మార్టం కోసం హైకోర్టులో పిల్ వేశానని హర్ష కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో నేను వేసిన పిల్ కు సహకరించాలని రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హర్ష కుమార్ కోరారు. మరోవైపు, సీబీఐ విచారణ చేసినా పాస్టర్ ప్రవీణ్ కేసులో న్యాయం జరగదని అభిప్రాయపడ్డారు హర్షకుమార్.. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు, విశాఖ పోర్టులో డ్రగ్స్ కేసులను సీబీఐ ఏమీ తేల్చలేదని గుర్తు చేశారు. అందుకే సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్ చేస్తున్నానని అన్నారు. వచ్చే నెల 24న పాస్టర్ ప్రవీణ్ ఘటనా స్థలం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు– హర్ష కుమార్ ప్రకటించారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించ వద్దని విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభకు కేఏ పాల్ ను ఆహ్వానిస్తానని అన్నారు.. పాస్టర్ ప్రవీణ్ ది హత్య అని నమ్మేవాళ్లు వచ్చేనెల 24న బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇక, సీఎంగా ఉన్న చంద్రబాబును ఏకవచనంతో సంభోదించడం తప్పే, ఫ్రస్టేషన్ లో ఉండి సీఎం చంద్రబాబును ఏకవచనంతో సంభోదించినందుకు క్షమాపణ చెబుతున్నానని అన్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. కాగా, 'నన్ను అరెస్టు చేసి పోలీసులు 5 గంటల పాటు– కారులో తిప్పడం వల్లే అసహనానికి లోనై కోపంలో సీఎంను ఏకవచనంతో మాట్లాడా.. ఆ తర్వాత అలా మాట్లాడినందుకు బాధపడ్డాను అన్నారు.. వ్యక్తిగత విమర్శలు నా స్వభావం కాదు. అవసరమైతే క్షమాపణ చెబుతా. ఏ పార్టీనైనా పొగడటం నాకు చేతకాదు. అంశాల ప్రాతిపదికన విమర్శిస్తాను అంటూ రెండు రోజుల క్రితం ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. ఈ రోజు మీడియా సాక్షిగా సీఎం చంద్రబాబుకు క్షమాపణలు చెప్పారు.

## తెలంగాణలో ఎండలకు తోడు వర్షాలు

### భిన్నమైన వతావరణం ఉంటుందని వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉండబోతున్నాయి. అధిక ఎండలతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు, రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షంతోపాటు ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది వాతావరణ శాఖ. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పలు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది . పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడు, ఖమ్మం జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు– పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.ఈ జిల్లాల్లో గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇక హైదరాబాద్ , దాని చుట్టు– పక్క న ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## ఆత్మరక్షణలో పాక్ నేతలు

### సింధూజలాల ఒప్పందం రద్దుతో గిలగిల

### తట్టుకోలేక పలు రకాలుగ ప్రేలాపనలు

**ఇస్లమాబాద్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

పహల్గాం దాడి వెనుకున్న కీలక సూత్రధాని పాక్‌కు ఝలకిచ్చేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడం ద్వారా దయాది దేశానికి భాతర్ గట్టి షాకే ఇచ్చింది. రాబోయే ముప్పును తలుచుకుని పాక్ రాజకీయ నేతలు మొదలు సామాన్యుల వరకూ ఇప్పుడు వణికి పోతున్నారు. అయినా మేకపోతు గాంభీర్యంతో బీరాలు పలుకుతున్నారు. చిక్కులు తప్పవని చింతిస్తున్నారు. ప్రధాని మోదీ బీహార్‌లో చేసిన ప్రసంగం తరువాత పాక్ నేతలు తమ నోటికి పనిచెప్పడం మొదలెట్టారు. ఉగ్రవాదులను ప్రపంచం అంచులవరకూ వెంటాడి అంతమొందిస్తామని ప్రధాని మోదీ బీహార్‌లో ప్రసంగించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని వదిలిపెట్టేది లేదని గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ చర్యలు పాక్‌కు భారీ షాకిచ్చాయనేందుకు సూచనగా అక్కడి పీపీపీ పార్టీ నేత బిలావాట్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదీలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ బిలావాల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. పాకిస్థాన్ గానీ అంతర్జాతీయ సమాజం కానీ ఈ యుద్ధ కాంక్షను అస్సలు సహించదు. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటుంటారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఓ ర్యాలీలో ప్రగల్భాలు పలికారు. భారత్‌తో ఉద్రిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్‌ల మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తూర్పున ఉన్న బియాస్, రావీ, సట్లజ్ నదుల్లోని నీళ్లపై హక్కులు భారత్‌కు, సింధూ నది, ఛెనాబ్, ఝెలమ్ నదుల నీళ్లు పాక్‌కు దక్కాయి. అయితే, పహల్గాం దాడి తరువాత పాక్ తగిన గుణపాఠం చెప్పాలన్న సంకల్పంతో ఉన్న భారత్ ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ క్రమంలో సింధూ నది నీటిని భారత్ దిగువన ఉన్న పాక్‌కు విడుదల చేయకపోతే దాయాది దేశానికి షాక్ తప్పదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## ధర్మరక్షణ మన శ్వాస కావాలి!

### ( ఆధ్యాత్మికం చింతన)

**తిరుమల,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుంది. ధర్మ రోణ అన్నది నిత్యం అలవాటు కావాలి. ఆచరణలోకి తేవాలి. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు. ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగాలి. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవాలి. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కలియుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతియైన భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం, అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుంది. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనే మాట స్ఫురిస్తుంది. 'ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను' అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు. అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుంది. అప్పుడు దేశం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది. సత్పురుషులైన సప్తర్షులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగలిగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి. కాబట్టి, మానవులు సత్సాంగత్యం ద్వారా సత్ఫలితాలు పొందగలరని గుర్తుంచుకోవాలి. మంచి పనులు చేయడంతో పాటు, మంచి వ్యక్తులతో సావాసం చేస్తేనే మన మంచికి సార్థకత ఉంటుంది.

## శ్రీనగర్ నుంచి విమాన టిక్కెట్లు రద్దు

### వెనక్కి వచ్చేస్తున్న పర్యాటకులు

**శ్రీనగర్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

కశ్మీర్ పర్యాటకం ఒక్క దెబ్బకు కుదేలవుతుంది. పహల్గావ్ ఘటనతో టూరిస్టులు వెనక్కి తగ్గుతున్నారు. కశ్మీర్ హోటళ్ళ నుంచి ఫ్యూచర్ క్రెడిట్ అవకాశాలు ఇచ్చాయి. ఇప్పుడు బుక్ చేసుకున్నవి వచ్చే సీజన్ వరకూ రిజర్వులో ఉంచుకునే అవకాశం కల్పించాయి. విమాన టికెట్లు రద్దు చేసుకుంటే మొత్తం సొమ్మును విమానయాన సంస్థలు తిరిగి ఇచ్చేస్తున్నాయి. విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చేసిన ఏర్పాటుతో టూరిస్టులకు ఊరట లభించింది. ప్రత్యేక ఆఫర్లు ఇచ్చినా పర్యటకులు ఉండడానికి సిద్ధంగా లేమని అంటున్నారు . మరో మూడు నెలల వరకూ కశ్మీర్ పర్యాటకంలో నిస్తేజం తప్పదని స్థానికులు అంటున్నారు. అమర్‌నాథ్ యాత్రికులు సైతం వెనకడుగు వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. పహల్గాం ఘటనలో ఏపీకి చెందిన చంద్రమౌళి మృతి చెందారు. బుధవారం రాత్రి చంద్రమౌళి మృత దేహానికి విశాఖ ఎయిర్ పోర్టులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. గురువారం పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చంద్రమౌళి ఇంటికి వచ్చి ఆయనకు నివాళులు అర్పించి చంద్రమౌళి భార్యను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందజేసింది. విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చంద్రమౌళి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కును అందజేశారు.

## బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

### తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.

## పహల్గాం దాడితో మాకు సంబంధం లేదు

### మేము ఆ ఘాతుకానికి పాల్పడలేదు - తీవ్రనిరసనలతో నాలుక మడతేసిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్

**శ్రీనగర్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

పహల్గాం దాడిపై కశ్మీర్‌లో నిరసనలు మిన్నంటాయి. టెర్రిస్టుల చర్యలపై ఇప్పుడు స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. తమ పొట్ట కొట్టారని, పచ్చిన కాశ్మీర్‌లో చిచ్చు పెట్టారని విమర్శలు చేస్తున్నారు. అమాయక టూరిస్టులను బలితీసుకోవడాన్ని కశ్మీర్ సమాజం ముక్త కంఠంతో ఖండించింది. ఈ నేపథ్యంలో లష్కరే తయ్యిబా అనుబంధంగా కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉగ్రవాద బృందం 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఊహించని యూటర్న్ తీసుకుంది. పహల్గాం దాడి తామే చేశామని తొలుత ఘనంగా ప్రకటించిన టీఆర్ఎఫ్.. ఇప్పుడు తమకు ఆ దాడితో ఏమాత్రం సంబంధం లేదంటూ తాజాగా ప్లేటు ఫిరాయించింది. హ్యాకర్ల కారణంగా ఈ ప్రకటన విడుదలైందని, దీని వెనుక భారత సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఉండొచ్చని కూడా పేర్కొంది. పహల్గాం దాడిలో మా పాత్ర అసలేమీ లేదు. దీన్ని మాకు ఆపాదించడం తప్పే కాకుండా తొందర పాటు చర్య అవుతుంది. తొలి ప్రకటనపై మేము అంతర్గత ముదింపు నిర్వహించాము. మా డిజిటల్ వేదికలపై సైబర్ దాడితో ఈ ప్రకటన వెలువడిందని గుర్తించాము. మా అనుమతి లేకుండా విడుదలైన ప్రకటన ఇది. సైబర్ దాడి ఎలా జరిగిందో తెలుసుకునేందుకు పూర్తిస్థాయి విచారణ ప్రారంభించాము. అయితే, ప్రాథమిక ఆధారాలు మాత్రం భారతీయ సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలవైపు చూపిస్తున్నాయని అంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ వాదనను బలపరిచేందుకు ఓ ఆడియో క్లిప్‌ను కూడా రిలీజ్ చేసింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టుల హత్యకు తామే కారణంటూ టీఆర్ఎఫ్ తొలుత గర్వంగా ప్రకటించుకున్న విషయం తెలిసిందే. దీంతో, కశ్మీర్ ప్రజల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. పాకిస్థాన్‌పై, పాక్ ప్రేరేపిత ఉగ్రమూకలపై స్థానికుల్లో ఆగ్రహం పెల్లుబికింది. 2023లో భారత ప్రభుత్వం టీఆర్ఎఫ్‌ను ఉపా చట్టం కింద ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. చొరబాట్లను ప్రోత్సహించడం, మిలిటెంట్లను చేర్చుకోవడం, పాక్ నుంచి ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారంటూ టీఆర్ఎఫ్‌ను టెర్రరిస్టు సంస్థగా ప్రకటించింది. మరోవైపు, పహల్గాం దాడి తరువాత ప్రపంచదేశాలు భారత్‌కు మద్దతు ప్రకటించాయి. భద్రతా మండలి కూడా ఈ దాడిని ముక్త కంఠంతో ఖండించింది. నిందితులకు శిక్ష పడాల్సిందేనంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ సింధూ నదీ ఒప్పందం నిలుపుదల చేయడంతో పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. రాబోయే నీటి ఎద్దడిని ఎలా తట్టుకోవాలో తెలీక అక్కడి నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. నీటిని ఆపడం యుద్ధ చర్యగా పరిగణిస్తామని చెబుతున్నారు.

## యూఎస్ విద్యార్థులకు భారీ ఊరట

### కోర్టు మొట్టికాయలతో వీసా రద్దు నిర్ణయం వెనక్కి

**వాషింగ్టన్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు/చట్టబద్ధ హోదాను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ట్రంప్ సర్కారు వెనక్కి తగ్గింది. ప్రధానంగా ఇటీవల కోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టింది. నిర్ణయాన్ని రద్దు చేసింది దీంతో ట్రంప్ సర్కార్ ఆ విద్యార్థుల లీగల్ స్టేటస్‌ను పునరుద్ధరించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఓ న్యాయవాది తాజాగా వెల్లడించారు. వీసాలు రద్దయిన వారిలో కొంతమంది భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే వారి చట్టబద్ధ హోదాను తొలగించినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో 187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసింది. దీంతో డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా.. కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు. తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు.. విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. సాధారణంగా వీసా లేదా చట్టబద్ధ హోదా రద్దయినప్పుడు.. విదేశీ విద్యార్థుల వివరాలను పొందుపర్చే స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ డేటాబేస్ నుంచి వారి వివరాలు తొలగిస్తారు. అయితే, ఈ రికార్డుల టెర్మినేషన్‌కు సంబంధించిన ట్రంప్ సర్కారు త్వరలోనే కొత్త పాలసీ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు తొలగించిన విద్యార్థుల రికార్డులన్నింటినీ తిరిగి యాక్టివేట్ చేస్తున్నట్లు- ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హోదా లభిస్తుందన్నారు.

## అహ్మదాబాద్‌లో పోలీసుల విస్తృత గాలింపు

### 400 మందికి పైగా అనుమానాస్పదుల గుర్తింపు

### వారిలో 127మంది అక్రమ బంగ్లాదేశీయులు

**గాంధీనగర్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో భారత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరవ్యాప్తంగా శనివారం క్రైమ్ బ్రాంచ్ అధ్వర్యంలో ముమ్మర తనిఖీలు, సోదాలు నిర్వహించింది. అందులోభాగంగా 400 మందికిపైగా అనుమానాస్పద వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించారు. వీరిలో 127 మంది బంగ్లా దేశీయులు అక్రమంగా దేశంలో నివసిస్తున్నట్లు గుర్తించారు. విచారణ అనంతరం వారి వారి ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించామని అహ్మదాబాద్ - బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియన్ వెల్లడించారు. అహ్మదాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ వలసదారులను పట్టుకోవడానికి ఈ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు డీసీపీ సోదాహరణంగా వివరించారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దీంతో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయారాష్ట్రాల్లో నివసిస్తున్న అక్రమ వలసదారులు మరి ముఖ్యంగా పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని వారిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అహ్మదాబాద్‌లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను భారత్‌లోని పలు దేశాల రాయబారులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేసిన విషయం విదితమే.

## మాజీ ఎంపి బుట్టా రేణుకకు ఎల్ఐసి షాక్

### రుణాల రికవరీకి ఆస్తుల వేలానికి సిద్ధం

**కర్నూలు,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగం ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పును తీసుకున్న కేసులో వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతుల నుంచి రికవరీకి రంగం సిద్ధం అయ్యింది. తీసుకున్న అప్పుడు ఈ దంపతులు తిరిగి చెల్లించ లేదు. దీంతో వారి ఆస్తులను వేలం వేసే దిశగా సంస్థ అడుగులు వేస్తోంది. కొంత కాలం పాటు కిస్తీలు సక్రమంగానే వీరు చెల్లించారు. కానీ గత ఐదేళ్లగా వీరు ముఖం చాటేశారు. సంస్థ ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపి.. వారితో చర్చించినా లాభం లేకుండా పోయింది. దీంతో వారి ఆస్తులను వేలం వేసేందుకు ఎల్ఐసీ చర్యలు చేపట్టింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15 ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ కార్యకలాపాలకు ఆ రుణాన్ని వినియోగించారు. ఈ రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు,వడ్డీ కలిపి ఇంకా రూ. 340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రతిపాదన ఉందని హెచ్ఎఫ్ఎల్ ప్రతినిధులు అంగీకరించ లేదు. ఆ క్రమంలో పలు ప్రతిపాదనలను సంస్థ ప్రతినిధుల ఎదుట ఆ దంపతులు ఎదుట ఉంచారు. అందుకు వారు సమ్మతించలేదు. దీంతో బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7,205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ సైతం స్పందన లేదు. ఈ నేపథ్యంలో ఈ ఆస్తులను మరోసారి వేలానికీ ప్రయత్నిస్తున్నారు. వీరి ఆస్తులను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని భయంతో ఎవరు ముందుకు రావడం లేదనే ఓ చర్చ సైతం సాగుతోంది.

## పక్కింటి ఇల్లాలిపై కన్నేసి అత్యాచార యత్నం

### ప్రతిఘటించడంతో హత్య...ఆపై ఆత్మహత్య

**రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

సిరిసిల్ల జిల్లాలో దారుణ సంఘటన చోటుచేసుకుది. పక్కింటి మహిళపై ఓ వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడి.. ఆ తర్వాత హత్య చేసి చంపేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం.. జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో రేఖ అనే వివాహితను పక్కింట్లో ఉంటున్న శ్రీకాంత్ అనే వ్యక్తి హత్య చేసి తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు. రేఖ భర్త ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లాడు. మరోవైపు, శ్రీకాంత్ భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో చెల్లి అనే పిలిచే శ్రీకాంత్.. రేఖను ఇంట్లోకి వచ్చిన సమయంలో ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో కోడవలితో నరికి చంపాడు. తర్వాత భయంతో శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్ట్ మార్టం కోసం రెండు మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో భారీగా పోలీసులు మోహరించారు.

# బిఆర్ఎస్ సభను బహిష్కరించాలి

## కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని అన్నారు శనివారం వరంగల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై రాజేందర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను విధ్వంసం చేశారని ఆరోపించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేశారని మండిపడ్డారు. వరంగల్‌కు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. సభను పాత కరీంనగర్ జిల్లా.. ఇప్పటి హనుమకొండ జిల్లాలో పెట్టుకుని ఛలో వరంగల్ అంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభకు వరంగల్‌కు ఏం సంబంధమని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

## నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం

**నాగర్ కర్నూలు,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్-ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ- నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ- డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

# మాజీ ఇఎన్‌సి హరిరామ్ నివాసాలపై సోదాలు

## భారీగా ఆస్తులు గుర్తించిన ఎసిబి

## మర్ముక్ ఎమ్మార్వో కార్యాలయంలోనూ సోదాలు

**హైదరాబాద్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

తెలంగాణ ఇరిగేషన్ శాఖ మాజీఇఎన్‌సి హరిరాం ఇంటిపై ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హరిరామ్ ఇంటితో పాటు- 14చోట్ల ఉదయం 6గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. గడిచిన 11 గంటలుగా ఆయా ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. హరిరామ్ భార్య అనిత ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. నీటిపారుదల శాఖలో అనిత డిప్యూటీ- ఇఇగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించారు హరిరాం. కేందరం ఇచ్చిన నివేదిక రిపోర్ట్ ఆధారంగా ఎసిబి సోదాలు చేపట్టింది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వానికి వేదిక ఇచ్చింది. నివేదికలో హరిరాంపై పలు కీలక అంశాలు ప్రస్తావించింది. కాలేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డట్లు-ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సి హరీరాం భారీగా ఆస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్ లో 30 ఎకరాల్లో ఫామ్ హౌస్, హైదరాబాదులో లగ్జరీ ప్లాట్లు- గుర్తించింది ఏసీబీ.. గజ్వేల్ నియోజకవర్గం మర్ముక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం మార్ముక్ లో 30 నుంచి 100 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఆధారాలపై మర్ముక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.

# రజతోత్సవ సభతో చిగురించిన ఆశలు

## కెసిఆర్ నాయకత్వంపై మళ్లీ ధైర్యం

## మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

వరంగల్‌లో ఆదివారం నిర్వహించబోతున్న రజతోత్సవ సభతో తెలంగాణ ప్రజల్లో మళ్ళీ ఆశలు చిగురించాయని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేసీఆర్ తమకు అండగా ఉన్నారు అనే ధైర్యం మళ్ళీ ప్రజల్లో కలుగుతోంది.. కేసీఆర్ ప్రసంగం వినేందుకు లక్షలాదిగా రేపు వరంగల్ సభకు తరలి రానున్నారు.. ఇప్పటికే రజతోత్సవ సభకు అన్ని ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. కార్యకర్తలు, యువకులు రేపు సభ సజావుగా జరిగేందుకు వాలంటీ-ర్లుగా సేవలు అందిస్తున్నారు అని పేర్కొన్నారు. ఇక, రేపు తెలంగాణ భవన్ లో పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేటీ-ఆర్ గులాబీ జెండా ఎగుర వేస్తారు అని శ్రీనివాస్ గౌడ్ చెప్పుకొచ్చారు. ఇక, ఆ తర్వాత జలదృశ్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుష్పాంజలి ఘటిస్తారు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ చెప్పే మాటలను సభకు వచ్చే వారు ఊరూరా తిరిగి ప్రచారం చేయాలి అని కోరారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఆగం చేస్తుంటే బాధ కలుగుతుంది అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.



# సింధూజలాల నిలిపివేత నిర్ణయం

## పాక్‌లో తీవ్ర నీటి సంక్షోభం-తాజా పరిస్థితులపై మీమ్స్

**న్యూఢిల్లీ,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్తాన్‌కు సింధు జలాలను సరఫరా కాకుండా నిలిపి వేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంతో పాక్ అల్లాడుతోంది. అసలే నీటి కొరతతో అల్లాడి పోతున్న పాకిస్తాన్‌కు భారత్ నిర్ణయంతో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. నీటి సరఫరా నిలిపి వేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా తప్పుబట్టింది. నీటిని నిలిపివేయటం యుద్ధానికి కాలు దువ్వటమే అంటూ మండిపడింది. మొత్తానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించింది. అయితే, గత కొద్దిరోజుల నుంచి నీటి సరఫరా లేకపోవటంతో పాకిస్తాన్‌లోని చాలా ప్రాంతాల్లో కరువు పరిస్థతి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్లు లేకుండా అక్కడి జనం అల్లాడుతున్నారు. భారత్.. పాక్‌కు నీటి సరఫరా ఆపివేయటం, అక్కడి పరిస్థితులపై సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్స్, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన వారే ఈ మీమ్స్, వీడియోలు పోస్టు చేయటం గమనార్హం. వారిపై వారే సెటైర్లు వేసుకుంటూ ఉన్నారు. ఫైజన్ అనే పాకిస్తాన్ నెటిజన్.. నీటిని ఇవ్వాలంటూ చేతులు జోడించి వేడుకున్నాడు. చాలా మంది పాకిస్థానీలు తమ పరిస్థితిని కామెడీగా ప్రపంచానికి తెలియజేస్తున్నారు. మరికొంతమంది మాత్రం బాధపడుతూ కామెంట్లు- చేస్తున్నారు. ఇండియా పాకిస్తాన్ మీద బాంబు వేస్తే.. ఇంతటితో గొడవ ముగుస్తుందని ఓ పాకిస్తానీ నెటిజన్ కామెంట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తానీల వీసాలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. సాధారణ వీసాల గడుపు రేపటితో తీరనుంది. మెడికల్ వీసాల గడువు 29 వరకు ఉంది. గడువు తేదీ కంటే ముందే పాకిస్తానీలు ఇండియా వదిలి వెళ్లిపోవాలని విదేశీ వ్యవహారాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తానీలు తమ దేశానికి క్యూలు కట్టారు. సరిహద్దు దగ్గర పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కిలోమీటర్ల వరకు లైను ఉంది. అందరూ తమ తట్టా బుట్టా సర్దుకుని పాకిస్తాన్ వెళ్లిపోతున్నారు. భారత్ తీసుకున్న నిర్ణయంతో వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

## మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ

## డిజిపిని కలిసి చర్చించిన ఎంపి రఘునందన్

**హైదరాబాద్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ- అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు- అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు అని డీజీపీని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలోఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు..నేర్పుతున్నారని ప్రశ్నించారు. అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని అడిగారు. దీంతో పాటు- రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలోని వారందరూ ఏ రాష్ట్రం, ఏ దేశం వాళ్ళు.. వారికి ఏం నేర్పిస్తున్నారో సీఎస్, డీజీపీ చూడాలన్నారు. ఇక, ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇం-టె-లిజెన్స్ ఎందుకు వైఫల్యం చెందింది.. అక్కడ ఏం జరిగిందని గుమిగూడిన అందరినీ రిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రఘునందన్ రావు పేర్కొన్నారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తెలంగాణతో పాటు- హైదరాబాద్ లో ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్, రోహింగ్యాలను వెళ్లగొట్టకపోతే భాగ్య నగరం మండుతుందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. హైదరాబాద్ లో 70 వేల మంది రోహింగ్యాలు ఉన్నారని అంటున్నారు.. ఇంతకీ ఏం జరుగుతున్నాదని ప్రశ్నించారు. గతంలో డీజీపీ ఆఫీసు మీద బురఖాలో వచ్చి దాడి చేసిన ఘటనను మర్చిపోవద్దని గుర్తు చేశారు. అహింసో పరమో ధర్మో అనేది మా నినాదం కానీ మమ్మల్ని ఇబ్బంది పెడితే హింస ఉంటది అని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.



# మావోయిస్టులతో చర్చలు జరపండి

## కర్రెగుట్ట కూంబింగ్ తక్షణం ఆపేయండి

## కేంద్రానికి సిపిఐ నేత కూనంనేని వినతి

**హైదరాబాద్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు పదే పదే ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ఛత్తీస్ ఘడ్ సరిహద్దులోని కర్రెగుట్టలో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించడం సమంజసం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తక్షణమే కర్రెగుట్ట అడవులలో కూంబింగ్ నిలిపివేసి.. మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు అంగీకరించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది సాయుధ బలగాలు చుట్టు-ముట్టి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా మారణ హోమం చేయడం సరైన చర్య కాదని ఎమ్మెల్యే కూనంనేని అన్నారు.ఇక, అణచివేత ఒక్కటే మార్గం కాదని వాటిని చర్చల ద్వారా పరిష్కరించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు మరోసారి చేసిన ప్రతిపాదనను పెడచెవిన పెట్టడం శ్రేయస్కరం కాదని సూచించారు. ఇప్పటికే మావోయిస్టులు పదుల సంఖ్యలో హతమైనట్లు- వార్తలు వస్తున్నాయి.. అలాగే, సాయుధ బలగాలు వడదెబ్బకు గురైనట్లు- సమాచారం వస్తుంది.. వీటన్నింటిని పరిగణలోకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని కూనంనేని విజ్ఞప్తి చేశారు.

# హర్యానాలో దారుణ ఘటన

## చిన్నారిని చంపి..తల్లిపై సామూహిక అత్యాచారం

**చండీగఢ్,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

రేపిస్టులు దారుణానికి ఒడిగట్టారు. బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన హర్యానాలోని జీంద్‌లో కలకలం రేపింది. జరిగింది. గత మంగళవారం రాత్రి భర్త లేని సమయం చూసి గుడిసెలోకి నలుగురు దుండగులు చొరబడ్డారు. ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రపోతున్న తల్లి పై దాడి చేశారు. ఆమెతోపాటు అయిదేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న చెత్తకుప్ప వద్దకు ఎత్తుకెళ్లారు. అక్కడ చిన్నారి గొంతునులిమి హత్య చేసి చెత్త కుప్పలో పడేశారు. బాధితురాలిపై నలుగురూ అత్యాచారానికి పాల్పడ్డారు. తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న మహిళను అక్కడే వదిలేసి పారిపోయారు. చిన్నారి మృతదేహం రాత్రంతా చెత్తకుప్పలోనే ఉంది. గురువారం స్పృహలోకి వచ్చిన మహిళ జరిగిన దారుణాన్ని పోలీసులకు వెల్లడించింది. నిందితుల్లో అమిత్ అనే వ్యక్తితోపాటు-ముగ్గురు మైనర్లు ఉన్నట్లు ఎస్.ఐ. యశ్వీర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

# తమిళనాట దారుణ ఘటన

## వివాహేతర సంబంధంతో చిన్నారి హత్య

**చెన్నై,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

మ వివాహేతర సంబంధానికి అడ్డం వస్తోందని ఆగ్రహించిన ఓ తల్లి, ఆమె ముగ్గురు ప్రియులు రెండున్నరేళ్ల బాలికపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా చిన్నారికి మద్యం తాగించి పడుకోబెట్టేందుకు యత్నించారు. దెబ్బలకు తాళలేక ఆ చిన్నారి మృతి చెందింది. తమిళనాడు తిరునల్వేలి జిల్లాలో జరిగిన ఈ ఘోరానికి సంబంధించిన వివరాలిలా వున్నాయి... దిసైవినై ద్వారంబట్టు ప్రాంతంలో శరత్, బృంద (25) అనే భార్యాభర్తలు నివసిస్తున్నారు. వేర్వేరు కులాలకు చెందిన వీరు నాలుగేళ్ల క్రితం ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. వీరికి దర్శిని (2) అనే కుమార్తె ఉంది. శరత్ కోవైలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బృంద కొంతమంది యువకులతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో గత బుధవారం రాత్రి లింగసెల్వం, ముత్తుచుదర్, బెంజమిన్ అనే ముగ్గురు యువకులు బృందాను, ఆమె కుమార్తె దర్శినిని వాళతొట్టమ్ అనే ప్రాంతానికి తీసుకెళ్ళారు. ఆ తర్వాత దర్శినిని రోడ్డు పక్కనే కూర్చోబెట్టి బృందాతో గడిపేందుకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఏడుస్తుండడంతో. తమకు అంతరాయం కలిగిస్తుందని ఆగ్రహించిన ముగ్గురు యువకులు, బృంద కలిసి ఆ చిన్నారి చేత బలవంతంగా మద్యం తాగించగా, కొద్దిసేపటికే ఆ చిన్నారి ప్రాణాలు విడిచింది. ఇంత జరిగినా ఏ మాత్రం దిగులు చెందని బృంద మరుసటి రోజు తన కుమార్తె అనారోగ్యంతో మృతి చెందినట్లు- నాటకమాడింది. భర్త, కుటుంబీకులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బృందాను, ఆమె సన్నిహితులను తమదైన శైలిలో విచారించడంతో అసలు గుట్టురట్టయ్యింది. దీంతో ఆ నలుగురినీ పోలీసులు అరెస్టు చేశారు.

# నేను ఈ దేశ కోడలును..ఇక్కడే ఉండనివ్వండి

## సీమా హైదర్ వీడియో విడుదల

**న్యూఢిల్లీ,ఏప్రిల్26(తెలంగాణవీణ):**

పహల్‌గామ్ ఉగ్ర దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం దాయాది పాకిస్తాన్ విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం విదితమే. వాటిలో భాగంలో భారత్‌లో ఉంటున్న పాకిస్తానీలను ఈ నెల 27 నాటికి దేశం విడిచి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. విదేశాంగ మంత్రిత్వశాఖ. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన కూడా విడుదల చేసింది. పాక్ పౌరులకు జారీ చేసిన వీసాలు అన్నీ ఈ నెల27తో రద్దు అవుతాయని ఎంఇఎ తెలిపింది. అయితే, మెడికల్ వీసాలపై ఉన్నవారికి మాత్రం 29 వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో పాక్ జాతీయురాలు సీమా హైదర్‌ను దేశం నుంచి బహిష్కరిస్తారని వార్తలు వచ్చాయి. దీనిపై సీమా హైదర్ తాజాగా స్పందిస్తూ ఒక వీడియో విడుదల చేసింది. 'నేను పాకిస్తాన్ తనయను. కానీ ఇప్పుడు భారత కోడలిని' అని ఆమె తెలిపింది. తనకు పాక్ వెళ్లే ఉద్దేశం లేదని, ఆ దేశానికి తనను పంపవద్దని, భారత్‌లోనే ఉండేందుకు అనుమతించాలని సీమా ప్రధాని నరేంద్ర మోడీకి, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు విజ్ఞప్తి చేసింది. 2023లో తన ప్రియుడు సచిన్ మీనాను వివాహం చేసుకున్నప్పుడే తాను హిందు మతాన్ని స్వీకరించినట్లు- ఆమె గుర్తు చేసింది. దాయాది పాక్‌పై భారత్ అంతటా వ్యతిరేకత ఉన్నప్పటికీ సీమా హైదర్‌ను దేశంలో నివసించడానికి అనుమతిస్తారని ఆశిస్తున్నానని ఆమె తరఫు న్యాయవాది ఎపి సింగ్ చెప్పారు. సీమా హైదర్ భారత పౌరుని పెళ్లాడి, ఒక కుమార్తెకు జన్మ ఇచ్చిందని ఆయన తెలిపారు. అందుకే ఆమె పాక్ పౌరురాలు కాదని, భారత్‌ను విడిచి వెళ్లవలసిన అవసరం ఉండకపోవచ్చునని న్యాయవాది అన్నారు. కాగా, పాకిస్తాన్‌కు చెందిన సీమా హైదర్ ఆన్‌లైన్‌లో పబ్‌జి గేమ్ ద్వారా పరిచయమైన యుపికి చెందిన సచిన్ మీనా కోసం తన నలుగురు పిల్లలతో కలిసి 2023 మేలో కరాచీ నుంచి భారత్‌కు వచ్చిన విషయం విదితమే.

# ధోనీని బ్లేమ్ చేయొద్దు!

## సీఎస్కే జట్టు కూర్పుపై ధోనీకి సంబంధం లేదు

### మాజీ ప్లేయర్ సురేశ్ రైనా

2025 ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. తొమ్మిదింట్లో ఏడు ఓటములతో సీఎస్కే దాదాపు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే సీఎస్కే జట్టు కూర్పు, వేలంలో ఆటగాళ్ల కొనుగోలుపై ఆ టీమ్ మాజీ ప్లేయర్ సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. మెగా వేలంలో సరైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడంలో సీఎస్కే చురుగ్గా వ్యవహరించలేదని రైనా వ్యాఖ్యానించాడు. అయితే ధోనీ ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనేవాడు కాదని గుర్తు చేశాడు.'కాశీ సర్‌కు అడ్మినిస్ట్రేషన్‌వలో 30ఏళ్లకు అనుభవం ఉంది. క్రికెట్ వ్యవహారాలు, ఆటగాళ్లను ఎలా కొనుగోలు చేయాలి, గ్రూప్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలపై రూపా మేడమ్‌కు పట్టు ఉంది. అయితే ఈసారి మాత్రం ఎంపిక సరైన విధంగా ఉన్నట్లు అనిపించలేదు. ఇదే అందరి అభిప్రాయం. ధోనీ ఉన్నా కూడా ఇలా ఎందుకు జరిగిందని కొందరు అడుగుతారు. నిజాయతీగా చెప్పాలంటే నేను ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనలేదు. ఆ చర్చల్లో భాగం కాలేదు. ఎప్పుడైనా సరే నేను రిటైన్ చేసుకున్న ప్లేయర్ల గురించే మాట్లాడేవాడిని. ధోనీ కూడా తన నిర్ణయం చెప్పేవాడు. కానీ వేలంలో ఎప్పుడూ భాగం కాలేదు"కోర్ గ్రూప్‌లోని సభ్యులే వేలంలో పాల్గొంటారు. వేలానికి ధోనీ హాజరుకాడు. ఓ నలుగైదుగురు పేర్లను మాత్రమే సూచిస్తాడు. ఎవరిని రిటైన్ చేసుకోవాలో చెబుతాడు. 43 ఏళ్ల వయసులో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన ధోనీ కష్టపడితే మిగిలిన పది మంది ఏం చేస్తున్నారు? అందులో కొందరికి రూ.18 కోట్లు, రూ.17 కోట్లు, రూ.12 కోట్లు దక్కాయి. మేనేజ్‌మెంట్ నమ్మి అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. కానీ, పదే పదే అదే తప్పులతో ఫెయిల్ అవ్వడం చూస్తున్నాం' అని రైనా పేర్కొన్నాడు.అలాగే ధోనీ ఉన్నప్పటికీ మిగిలిన ఆటగాళ్లు రాణిస్తేనే గెలవడం సాధ్యమని పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్?లో చెన్నై ఇప్పటివరకు 9 మ్యాచ్?లు ఆడగా, కేవలం రెండే విజయాలు నమోదు చేసింది. 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది.





# ఎలైట్ లిస్ట్‌లో రోహిత్, విరాట్ సరసన ధోనీ

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ మరో అరుదైన ఘతన సాధించాడు. ఇప్పటికే కెరీర్?లో అనేక రికార్డులు సృష్టించి ధోనీ తాజాగా మరో మైలురాయి అందుకున్నాడు. శుక్రవారం చెపాక్ వేదికగా సన్?రైజర్స్? హైదరాబాద్?తో జరుగుతున్న మ్యాచ్?లో బరిలోకి దిగిన మహీ ఎలైట్ లిస్ట్?లో తన పేరు లిఖించుకున్నాడు. ధోనీ తన కెరీర్?లో 400వ టీ20 మ్యాచ్ ఆడుతున్నాడు. సన్?రైజర్స్?తో పోరుతో ధోనీ టీ20ల్లో 400 మ్యాచ్?ల్లో బరిలో దిగిన ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్లో ఈ మైలురాయి అందుకున్న నాలుగో భారత బ్యాటర్?గా నిలిచాడు. ఈ లిస్ట్?లో టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అత్యధికంగా 456 మ్యాచ్?లతో టాప్?లో కొనసాగుతున్నాడు. కాగా, 2006లో సౌతాఫ్రికా మ్యాచ్?తో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఏడాదే భారత్?కు టీ20 వరల్డ్?కప్ అందించిన భారత తొలి కెప్టెన్?గా రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా ఐపీఎల్?లో చెన్నైకు కెప్టెన్?గా వ్యవహరించిన ధోనీ ఐదుసార్లు (2010, 2011, 2018, 2021, 2023) ఛాంపియన్?గా నిలిపాడు. అంతర్జాతీయ టీ20ల్లో 98 మ్యాచ్?లు ఆడిన ధోనీ 1617 పరుగులు చేశారు. ఇక ఐపీఎల్? కెరీర్?లో 273 మ్యాచ్?లు పూర్తి చేసుకన్నాడు. ఇందులో 137.67 స్ట్రైక్ రేట్?తో 5383 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, సన్?రైజర్స్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 155 పరుగుల టార్గెట్?ను ఎస్?ఆర్?హెచ్? 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (44), కమిందు మెండిస్ (32), అనికేత్ వర్మ (19), నితీశ్ కెడ్డి (19) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన చెన్నై 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. హర్షల్ పటేల్ 4 వికెట్లతో సత్తా చాటాడు. కమిన్స్, ఉనాద్కట్?తు చెరో 2, షమీ, మెండీస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

ఐపీఎల్ తాజా సీజన్‌లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న రెండు జట్లు తలపడగా వాటిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ గెలిచి కాస్త పరువు నిలబెట్టుకోంది. సొంత మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్ మరో ఓటమిని ఖాతాలో వేసుకుంది. ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయింది. ఏ రకంగా చూసినా కూడా ఆ జట్టు టోర్నీలో ముందడుగు వేయదు. హైదరాబాద్ గెలిచినా కూడా ప్లేఆఫ్స్ అవకాశాలు కూడా కష్టంగానే ఉన్నాయి. కానీ అవకాశాలను మెరుగుపర్చుకుంది. 5 వికెట్ల తేడాతో చెన్నైపై హైదరాబాద్ విజయం సాధించింది.సొంత గడ్డపై జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ అతి కష్టంగా 154 పరుగులు చేసి ఒక బంతి మిగిలి ఉండగానే ఆలౌటైంది. బ్యాటింగ్ ఫామ్‌లో లేకపోవడంతో వరుస ఓటములు ఎదుర్కొంటున్న జట్టు ఈ మ్యాచ్‌లోనూ భారీ స్కోర్ చేయలేదు. ఏ బ్యాటర్ కూడా భారీ స్కోర్ చేయకపోవడం విశేషం. షేక్ రషీద్ గోల్డెన్ డకౌట్ కాగా.. ఆయుశ్ మాత్రే 30 పరుగులతో సత్తా చాటగా.. సామ్ కరన్ (9), శివమ్ దూబే (12), కెప్టెన్ ధోనీ (6), అన్షుల్ (2), నూర్ అహ్మద్ (2) అతి తక్కువ పరుగులు చేశారు. డేవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలవగా.. అతడికి కొంత సహకరించిన దీపక్ హుడా 22 పరుగులు చేశాడు. విజయం కోసం ఎదురుచూస్తున్న సన్‌రైజర్స్ బౌలర్లు ప్రత్యర్థిని భారీ పరుగులు చేయకుండా నియంత్రించారు. దాదాపుగా అందరూ బౌలర్లు చక్కటి బౌలింగ్ వేసి స్కోర్ బోర్డుకు కళ్లెం వేసి చివరకు ఆలౌట్ చేశారు. హర్షల్ పటేల్ అద్భుతంగా బౌలింగ్ వేసి నాలుగు వికెట్లను పడగొట్టి చెన్నై బ్యాటర్లను ఊచకోత కోశాడు. కెప్టెన్ కమిన్స్, జయదేశ్ ఉనద్కట్ తలా రెండు వికెట్ల చొప్పున తీయగా.. మెండీస్, షమీ ఒక్కో వికెట్ పడగొట్టారు.చెన్నై నిర్దేశించిన తక్కువ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ 5 వికెట్ల నష్టానికి 18.4 పరుగులు చేసి ఛేదించింది. గెలుపు నల్లేరుపై నడక అయినా కూడా కొంత కష్టపడి గెలిచింది. అభిషేక్ శర్మ ఒక్క పరుగు తీయలేకపోగా ట్రావిస్ హెడ్ 19 పరుగులు చేశాడు. ఇషాన్ కిషన్ 44 పరుగులతో భారీ స్కోరర్‌గా నిలవగా.. క్లాసెన్ 7 పరుగులకే ఔటయ్యాడు. అనికేత్ వర్మ 19 పరుగులు చేయగా.. కమిందు మెండిస్ 32లి పరుగులతో చెలరేగి ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. నితీశ్ కుమార్ 19లి పరుగులు చేశాడు. చెన్నై బౌలర్లు చక్కటి బౌలింగ్ వేసినా కూడా జట్టును ఓటమి నుంచి కాపాడలేకపోయారు. వికెట్లు తీయడానికి చాలా కష్టపడినా కూడా ప్రత్యర్థి బ్యాటర్లు గ్రౌండ్‌లోనే ఉండిపోయారు. చెన్నై తరఫున నూర్ అహ్మద్ 2 వికెట్లు తీయగా.. అన్షుల్, ఖలీల్ చెరో ఒక్కో వికెట్ తీశారు.ఈ సీజన్‌లో అత్యంత పేలవ ప్రదర్శన చేస్తున్న జట్టు చెన్నై సూపర్ కింగ్స్. 9 మ్యాచ్‌లు ఆడి 2 విజయాలు.. 7 ఓటములతో చెన్నై సూపర్‌కింగ్స్ చివరి నుంచి మొదటి స్థానంలో కొనసాగుతోంది. ఈ ఓటమితో ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయిన చెన్నై ఈ టోర్నీలో ఏ లెక్కల పరంగా చూసినా చెన్నై తదుపరి దశకు చేరదు. ఓటముల్లో చెన్నైతో పోటీ పడుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ విజయంతో కాస్త మెరుగుపడింది. 9 మ్యాచ్‌లు ఆడి మూడింట విజయం సాధించి.. 6 మ్యాచ్‌లను కోల్పోయిన సన్‌రైజర్స్ పరిస్థితి కొంత మెరుగుపడింది. ప్లేఆఫ్స్ చేరాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ తప్పక గెలవాల్సిందే. కానీ ప్రత్యర్థి సొంత గడ్డలో ఓడించి హైదరాబాద్ సత్తా చాటింది.



## చెన్నైపై విజయంతో హైదరాబాద్ ముందడుగు

## ప్లేఆఫ్స్ చేరాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ గెలవాల్సిందే

# సాయి కిశోర్ ప్రదర్శన నన్ను బాగా ఆకట్టుకుంది

## కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది

### ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి



ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన చేస్తూ అభిమానులను నిరాశపరుస్తోంది. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో ఆరింటిలో ఓడి పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో నిలిచింది. అయితే తాజాగా చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచులో విజయం సాధించి ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవం చేసుకుంది. అయితే మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జట్టు.. మెగా వేలంలో ఓ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ను దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడిందని, కానీ కొనుగోలు చేయలేక పోయిందని చెప్పాడు.గుజరాత్ టైటాన్స్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవిశ్రీనివాసన్ సాయి కిశోర్ ప్రదర్శన తనను బాగా ఆకట్టుకుందని తెలిపాడు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి. “కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది. అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ముంబై జట్టులో మిచెల్ శాంట్నర్, పంజాబ్ కింగ్స్ తరఫున హర్‌ప్రీత్ బ్రార్ మంచిగా ఆడుతున్నారు. ఇక సాయి కిశోర్ అద్భుతం. మెగా వేలంలో అతడిని కొనుగోలు చేసేందుకు బాగా ప్రయత్నించాం. చాలా దగ్గరి వరకు వెళ్లాం. అతడు మా జట్టులో ఉండాలని కోరుకున్నాం. పరిమిత ఓవర్ల క్రికెట్ లో మంచి బౌలర్‌కు కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనలో ఉన్నాయి. అతడు చాలా ధైర్యంగా ఆడతాడు. బంతిని బాగా తిప్పగలిగే సామర్థ్యం ఉంది. పేస్ మార్చగలిగే సామర్థ్యం ఉంది. ఇతడు ఆడే విధానం.. ఇతర స్పిన్నర్లుకు ఓ టెంప్లెట్ సెట్ చేస్తుంది. పోటీ పడి మరీ ఎలా విజయం సాధించొచ్చో అతడు చూపించగలడు. మంచి బ్యాటింగ్ పిచ్‌లపై కూడా అతడు మంచి ప్రదర్శన చేశాడు,” అని వెట్టోరీ పేర్కొన్నాడు.ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్ వర్సెస్ హైదరాబాద్ జట్టు మధ్య జరిగిన మ్యాచులో కిశోర్.. నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ వికెట్లు తీశాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 24 పరుగులే ఇచ్చాడు. దీని గురించి వెట్టోరీ మాట్లాడుతూ.. “అతడు హైదరాబాద్ కు వచ్చి మా జట్టుపై అద్భుతంగా, అసాధారమైన బౌలింగ్ చేశాడు. అతడు అద్భుతంగా రాణిస్తున్నాడని నేను అనుకుంటున్నాను.” అని వెట్టోరి అన్నాడు. కాగా, వేలంలో గుజరాత్ టైటాన్స్.. రైట్ టు మ్యాచ్ కార్డ్ ఉపయోగించి కిశోర్ ను రూ.2 కోట్లకు దక్కించుకుంది. అతడు 8 మ్యాచుల్లో 12 వికెట్లు తీశాడు.హైదరాబాద్ జట్టు స్పిన్ విభాగం.. ఈ సీజన్ లో ఇప్పటివరకు అంతగా రాణించలేదు. ఓవర్సీస్ లెగ్ స్పిన్నర్ అడం జంపా గాయం వల్ల తప్పుకోవాల్సి వచ్చింది. రాహుల్ చాహర్ కేవల ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ ఏడు మ్యాచులో ఐదు వికెట్లు మాత్రమే తీశాడు. మొత్తంగా 9 మ్యాచుల్లో మూడు విజయాలు అందుకుంది. తమ నెక్ట్స్ మ్యాచును నరేంద్ర మేదీ స్టేడియంలో మే2న గుజరాత్ టైటాన్స్ తో ఆడనుంది.

# అభిషేక్ ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు

ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరబాద్ తరఫున ఆడుతోన్న అభిషేక్ శర్మ .. ఈ సారి చెప్పుకోదగ్గ ప్రదర్శన ఇంకా చేయలేదు. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో 26.67 సగటుతో, 180.45 స్ట్రైక్ రేటుతో 240 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. అయితే సాధారణంగా అభిషేక్ శర్మ అనగానే టక్కున గుర్తొచ్చేది.. విధ్వంసకర బ్యాటింగ్. కానీ ఈ సారి మాత్రం అతడు ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు.తాజాగా చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన 43వ మ్యాచులో ఈ ఆల్ రౌండర్.. తన మాస్టర్ క్లాస్ ఫీల్డింగ్ ప్రదర్శనతో మ్యాచ్ గమనాన్నే మార్చేశాడు. ఏకంగా నాలుగు కీలక క్యాచులు పట్టుకుని, సీఎస్కేను 19.5 ఓవర్లలోనే 154 పరుగులకు కట్టడి చేయడంలో కీలకంగా వ్యవహరించాడు. అతడి ప్రదర్శన కేవలం సీఎస్కేను కట్టడి చేయడమే కాదు.. తప్పక గెలవాల్సిన మ్యాచును పూర్తిగా ఎస్ఆర్‌హెచ్ కంట్రోల్ లోకి తీసుకొచ్చాడు.ఈ మ్యాచులో షేక్ రషీద్, శివమ్ దూబె, దీపక్ హుడా, ధోనీ క్యాచులను పట్టుకున్నాడు అభిషేక్ శర్మ. స్లిప్, లాంగ్ ఆన్, పాయింట్, లాంగ్ ఆఫ్ పొజిషన్స్ లో నిలబడి ఈ క్యాచులను అందుకున్నాడు. తద్వారా ఐపీఎల్ లో సీఎస్కేపై అత్యధిక క్యాచులు అందుకున్న ఫీల్డర్ గా నిలిచాడు. మొత్తంగా ఈ ఐపీఎల్ సీజన్ లో 22 క్యాచులు పట్టుకోగా.. అందులో నాలుగు క్యాచులు సీఎస్కేతో తాజాగా జరిగిన ఈ మ్యాచులోనే అందుకోవడం విశేషం. ఐపీఎల్ లో అతడి మొత్తంగా క్యాచింగ్ ఎఫిషియన్సీ 71 శాతం ఉండగా, ఈ సీజన్ లో మాత్రమే 71.4 శాతం ఉండటం గమనార్హం.అంతకుముందు ఏబీ డివిలియర్స్ (దిల్లీ క్యాపిటల్స్, జొహన్నెబర్గ్ 2009), ఆర్పీ సింగ్ (డీసీహెచ్, చెన్నై, 2010), ఏంజెలో మ్యాథ్యూస్ (పీడబ్ల్యూఐ, చెన్నై 2012), రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్, బెంగళూరు, 2012).. సీఎస్కేపై తలో మూడు క్యాచులు పట్టుకున్నారు.సన్ రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. అభిషేక్ శర్మ క్యాచులు గురించి మాట్లాడుతూ.. “అతడు తన క్యాచులతో మమ్మల్ని ఉత్తమ స్థానంలో ఉంచాడు. నిజంగా చెప్పాలంటే, అవి ఎంతో ఒత్తిడి క్యాచులు. కానీ అతడు ఎంతో జాగ్రత్తగా వాటిని ఒడిసిపట్టుకున్నాడు.” అని అన్నాడు.




# వరుస ఓటములులతో సీఎస్‌కే ఓనర్ అత్యవసర సమావేశం!

ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) పరాజయాల పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ సూపర్ కింగ్స్ ఏడింటిలో ఓటమిపాలైంది. ఎన్నడూ లేని విధంగా సొంతగడ్డపై



వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. ఈ వరుస పరాజయాలపై సీఎస్‌కే ఓనర్ తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీమ్‌మేనేజ్‌మెంట్‌తో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించేందుకు సిద్ధమయ్యారని ఆ జట్టు మాజీ క్రికెటర్ సురేశ్ రైనా తెలిపాడు. భారీ అంచనాలతో ఐపీఎల్ 2025 సీజన్ బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. తీవ్రంగా నిరాశపరిచింది. ఈ సీజన్ ప్రారంభానికి ముందు పేపర్‌పై చాలా బలంగా కనిపించిన సీఎస్‌కే ఆరో టైటిల్ గెలిచేలా కనిపించింది. అశ్విన్ తిరిగి రావడంతో పాటు కీలక ఆటగాళ్లను కొనుగోలు చేయడంతో సీఎస్‌కేకు తిరుగులేదని అంతా అనుకున్నారు. అందుకు తగ్గట్లుగానే తొలి మ్యాచ్‌లో పటిష్ట ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది. సీఎస్‌కే సునాయసంగా ప్లే ఆఫ్స్ చేరుతుందని భావించారు. కానీ ఆ అంచనాలను తలకిందులు చేస్తూ సీఎస్‌కే దారుణ ప్రదర్శన కనబర్చింది. పేలవ బ్యాటింగ్, బౌలింగ్, చెత్త ఫీల్డింగ్‌తో వరుస పరాజయాలను ఎదుర్కొంది. గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ జట్టుకు దూరం కాగా.. ధోనీ తిరిగి సారథ్య బాధ్యతలు చేపట్టాడు. ధోనీ సారథ్యంలోనైనా సీఎస్‌కే గెలుస్తుందని అంతా భావించారు. కానీ ఆ జట్టు ఫలితాల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. ఎన్నడూ లేని విధంగా తుది జట్టులో పదే పదే మార్పులు చేసినా ఫలితం దక్కలేదు. బ్యాటింగ్ విభాగం వైఫల్యం సీఎస్‌కే విజయవకాశాలను దెబ్బతీసింది. జడేజా, సామ్ కరణ్‌లను అప్‌దీ ఆర్డర్ ఆడించినా ప్రయోజనం చేకూరలేదు.ధోనీ వచ్చే ఏడాది ఆడుతాడా? అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ధోనీ తర్వాత అతని స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. సీఎస్‌కే ఇంకా 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్లే ఆఫ్స్ చేరడం కష్టం. ఈ క్రమంలోనే చెన్నై పరాజయాలకు గల కారణాలపై మేనేజ్‌మెంట్ ఫోకస్ పెట్టిందని సురేశ్ రైనా తెలిపాడు.




# శర్వానంద్‌తో మరోమారు అనుపమ జోడీ

## సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి
కెమెరా: సౌందర్ రాజన్.ఎస్,
సంగీతం: భీమ్స్ సిసిరోలియో,
సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



# అమ్మా,నాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది

## నటి శృతిహాసన్ మనోగతం

తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీకి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను' అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ , సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రుతి 'కూలీ' సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు. నాగార్జున, ఉపేంద్ర తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతో ఇది ముస్తాబవుతోంది. ఆగస్టు 14న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.



# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

## థాంక్యూ మైడియర్

## అంటూ అల్లు అర్జున్ రిప్లై

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ 'మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. 'పుష్ప 2' రిలీజ్ సందర్భంగా 'పుష్ప' పేరుతో ఉన్న టీ– షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు' అని బన్నీ పేర్కొన్నారు. 'లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు.





Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written